# కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడండి

- మెట్‌పల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు



కౌన్సిలర్ మర్రి పోచయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, పాలకవర్గ సభ్యులు

మెట్‌పల్లి, ఆగస్టు 21: కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కోరారు. బుధవారం మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిలర్లు సమావేశంలో ప్రస్తావించారు. కౌన్సిలర్లు ఒజ్జెల బుచ్చిరెడ్డి, చెట్లపల్లి మీనా మాట్లాడుతూ, వీధుల్లో కుక్కల బెడదతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ పాలకవర్గం, అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టి కుక్కల బెడదను నివారించాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత మాట్లాడుతూ, సభ్యులు తెలిపిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, సమావేశంలో ప్రవేశపెట్టిన పలు అంశాలపై చర్చించాక సభ్యులు చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అంతకు ముందు ఇటీవల మృతి చెందిన 14వ వార్డు కౌన్సిలర్ మర్రి పోచయ్య ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కమిషనర్ మోహన్, అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బంద్ ప్రశాంతం



జగిత్యాల రూరల్: ఎస్సీ వర్గీకరణ వద్దంటూ నినాదాలు చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

జగిత్యాల రూరల్/కొడిమ్యాల/సారంగాపూర్/మల్లాపూర్/వెల్గటూర్, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం భారత్‌బంద్‌కు పిలుపునివ్వడంతో జగిత్యాల జిల్లాలోని వ్యాపారులు, విద్యా సంస్థల యాజమాన్యాలు, ప్రజలు స్వచ్ఛందంగా సహకరించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పట్టణంలో బైక్ ర్యాలీ తీశారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మద్దెల నారాయణ, కొప్పుల వెంకటరమణ, చిత్తరి ప్రభాకర్, కంటె అంజయ్య, మ్యాదరి శ్రీహరి, కాయితి శంకర్, వసంతరావు, నర్ర రాజేందర్, గిద్దె శంకరయ్య, కమలాకర్, రాజం, రమేశ్, సతీశ్, సుమన్, ప్రవీణ్, లక్ష్మణ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల మండలంలో మాల సంఘం మండలాధ్యక్షుడు కాయిత రాజు, నాయకులు కోమటి చంద్రశేఖర్, రాజేందర్, గుమ్మడి సత్యం, లక్ష్మీరాజం, చెలుముల్ల బాబు, మహేందర్, సురేశ్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు సదాల అశోక్, ఉయ్యాల కిషన్, బేర అశోక్, మేసు ఏసుదాసు, కనక రవి, ఏసు, ఎలీషా, రమేశ్, అనిల్, వినోద్, రాజ్‌కుమార్, రాజేందర్, సతీశ్, రామన్న, స్వామి, మల్లాపూర్ మండలంలో నాయకులు జంగం దినేశ్, లక్ష్మణ్, రాజు, అరుణ్, నర్సయ్య, ప్రేమ్, నిశాంత్, నర్సయ్య పాల్గొన్నారు. వెల్గటూర్‌లో మాల సంఘం మండలాధ్యక్షుడు విద్యాసాగర్, నాయకులు కుమార్, ఏ సతీశ్, సతీశ్, బాను, డిల్లేశ్, సాయి, ప్రవీణ్, సాయి, రాజీవ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ పంపు ఆపరేటర్ల నిరసన



పంప్‌హౌస్ ఎదుట నిరసన తెలుపుతున్న పంపు ఆపరేటర్లు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21: ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని మిషన్ భగీరథ పంపు ఆపరేటర్లు బుధవారం పంపులను ఆఫ్ చేసి నిరసన తెలిపారు. డబ్బా గ్రామ శివారులోని మిషన్ భగీరథ పంపు హౌస్ వద్ద ఎవరెస్ట్ ఇన్ ఫ్రా కంపెనీ ఆధ్వర్యంలో 9 మంది ఆపరేటర్లు పనిచేస్తున్నారు. ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని కొద్ది రోజుల క్రితం ముగ్గురు ఆపరేటర్లు మానేశారు. మిగితా ఆరుగురు ఆపరేటర్లు, స్వీపర్‌కు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకుండా కంపెనీ ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 31న కలెక్టర్ సత్యప్రసాద్‌తో పాటు మిషన్ భగీరథ ఈఈ, ఉన్నతాధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కావడంలేదని వాపోయారు. నిజామాబాద్ జిల్లా జలాల్‌పూర్ వద్ద పంపు ఆపరేటర్లు నిరసన చేపట్టి మోటార్లు ఆఫ్ చేయడంతో నీటి సరఫరా బంద్ కాగా డబ్బా పంప్ హౌస్ వద్ద నీటి సరఫరా నిలిపిపోయింది. తమకు ఆరునెలల జీతాలు చెల్లించేవరకు మోటార్లను ఆన్ చేసేది లేదని తేల్చిచెప్పారు. కాగా, మిషన్ భగీరథ అధికారులు అక్కడకు చేరుకొని శాంతింపజేసేందుకు యత్నించారు. పంపులు బంద్ చేయడంతో తాగునీటి ఎద్దడి తలెత్తకముందే అధికారులు ఆపరేటర్లకు జీతాలు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## నేడు కోరుట్లలో బీఆర్‌ఎస్ రైతు ధర్నా

కోరుట్ల, ఆగస్టు 21: రైతులందరికీ రూ.2 లక్షల పంట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద జాతీయ రహదారిపై గురువారం ఉదయం 10 గంటలకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ శ్రేణులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపాయి. రైతు ధర్నాకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరవుతారని, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

ధర్మపురి, ఆగస్టు 21: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ హామీని నిలబెట్టుకోలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, రైతు సంఘాలు నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆరోగ్య మిత్రల నిరసన

కోరుట్ల, ఆగస్టు 21: తమ సమస్యలు పరిష్కరించాలని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖాన ఎదుట బుధవారం ఆరోగ్య మిత్రలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇక్కడ ఆరోగ్య మిత్రలు కర్నె శ్రీనివాస్, రాజేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

## నూతన నియామకం

కోరుట్ల, ఆగస్టు 21: బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పట్టణానికి చెందిన సాడిగె మహేశ్‌ను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

## బీమా చెక్కు అందజేత

కొడిమ్యాల, ఆగస్టు 21: కొడిమ్యాల యూనియన్ బ్యాంక్ ఖాతాదారు జంతుల అన్విక ఇటీవల మృతిచెందారు. కాగా, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనా కింద నామిని జయ (అన్విక తల్లి)కు రూ. 2 లక్షలు మంజూరయ్యాయి. బుధవారం బ్యాంక్ మేనేజర్ సంజీవ్ చెక్కు అందజేశారు. సబ్ మేనేజర్ రాజు, ఆర్డీవో సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శికి సత్కారం

కోరుట్ల రూరల్, ఆగస్టు 21: మోహన్‌రావుపేట పంచాయతీ కార్యదర్శి సరిత ఇటీవల ఉత్తమ పురస్కారం అందుకోగా, బుధవారం మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. మాజీ సర్పంచులు మల్లారెడ్డి, నర్సయ్య, సోంబాబు, రాజేశం, ప్రసాద్, రాజు, రాజేశ్, రమేశ్, సురేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

CHANGE OF NAME

★I, T. AJAY S/o. RAMSINGH R/o. 3-1-36, Auto Nagar, Sircilla TG. Changed My Name As TAKUR AJAY SINGH S/o. TAKUR RAM SINGH As Per Aadhar & PAN Card.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు



కోరుట్ల: దాతను సన్మానిస్తున్న విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, తదితరులు

కోరుట్ల, ఆగస్టు 21: పట్టణంలోని వేంకటేశ్వరాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. అర్చకుడు బీర్నంది లక్ష్మీనర్సింహాచార్యులు వైదిక నిర్వహణలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ హాజరై ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించి, స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు అందించిన పలువురికి ప్రభుత్వ విప్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందించి సన్మానించారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని విప్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, తిరుమల గంగాధర్, కొంతం రాజం, పుప్పాల ఉమాదేవి, ప్రభాకర్, శీలం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, ఆగస్టు 21: పొరండ్ల గ్రామంలో నిర్మించిన ఎల్లమ్మఆలయంలో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 21: ఆత్మకూర్ గ్రామంలో ఆత్మనగర్–ఆత్మకూర్ గౌడ సంఘాల ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో రేణుకా ఎల్లమ్మ, గణపతి, మునీశ్వర, కాటమయ్య విగ్రహాలను బుధవారం వైభవంగా ప్రతిష్ఠించారు. వేడుకల్లో చిలివేరి రాజమల్లయ్య, రాములు, విజయ్, దిలీప్, శ్రీధర్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పెగడపల్లి, ఆగస్టు 21: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ తనిఖీ

కథలాపూర్, ఆగస్టు 21: కథలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం వైద్యశాఖ జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ అర్చన తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో అన్ని విభాగాలను పరిశీలించి, వైద్యసిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట వైద్యాధికారి సింధూజ, వైద్య సిబ్బంది చిన్న రాజం, శ్రీకాంత్, శ్రీలత, విజయ్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కళాశాల సిబ్బంది



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ

జగిత్యాల/టౌన్, ఆగస్టు 21: జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కళాశాలకు కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే, పట్టణానికి చెందిన ఎం శ్రీనివాస్‌కు రూ. 2 లక్షలు, మహ్మద్ ఆసిఫ్‌కు రూ. 2 లక్షల 65 వేల ఎల్వోసీ మంజూరైంది. ఇరువురి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే ఎల్వోసీ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జగదీశ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు రాజ్‌కుమార్, ఎంఏ షకీర్, ఫిరోజ్, జమీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఒకటిన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

జగిత్యాల టవర్ సర్కిల్, ఆగస్టు 21: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు సెప్టెంబర్ ఒకటిన స్థానిక రామ్‌బజార్‌లోని వైశ్య సంఘ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు మోటూరి శ్రీనివాస్, నరేందర్, ప్రభాకర్, కొండూరి రజినీకాంత్, హరీశ్ తెలిపారు. ఈనెల 22 నుంచి 24 వరకు నామినేషన్ల స్వీకరణ, 25, 26న నామినేషన్ల ఉపసంహరణ, సెప్టెంబర్ ఒకటిన ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## అంకిత భావంతో పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు

మేడిపల్లి, ఆగస్టు 21: ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని ప్రధానోపాధ్యాయురాలు లలిత పేర్కొన్నారు. దమ్మన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి ఉద్యోగోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులు నేరేళ్ల శివరామకృష్ణశాస్త్రి, గుజ్జేటి సత్యనారాయణ, బదిలీపై వెళ్తున్న ద్యావనపెల్లి శ్రీనివాస్‌ను బుధవారం ప్రధానోపాధ్యాయురాలితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గట్ల శేఖర్, పెద్ది రాజు, మురళీకృష్ణ, శంకర్, సాయి, గౌతం, రంగు రమేశ్‌గౌడ్, సీఆర్‌పీ బండ్ల రాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 21: జగ్గసాగర్ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌కుమార్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చిరంజీవి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి ప్రశాంత్‌ను బుధవారం సీసీ రోడ్లు, మురుగు కాలువలు కట్టడం లేదని మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన బొజ్జ చిన్నయ్య చంపుతానని బెదిరిస్తూ, విధులకు ఆటంకం కలిగించాడు. కాగా, కార్యదర్శి ఫిర్యాదు మేరకు చిన్నయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

## వృద్ధుల సంక్షేమానికి సర్కారు కృషి

జగిత్యాల టౌన్, ఆగస్టు 21: వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని వయోవృద్ధుల సంక్షేమ చట్టం ట్రిబ్యునల్ చైర్మన్, ఆర్డీవో మధుసూదన్ పేర్కొన్నారు. పట్టణంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. సీనియర్ సిటీజన్స్ సంక్షేమ, రక్షణ చట్టం పిలుపు పుస్తకాలను ఆవిష్కరించారు. 16 మంది విశిష్ట వయో వృద్ధులు, ఆరుగురు ఉత్తమ కొడుకులు, కోడళ్లను సన్మానించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ, కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ రక్షణ, పోషణ చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, హన్మంతరెడ్డి, వెల్ముల ప్రకాశ్‌రావు, బొల్లం విజయ్, యాకూబ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ దవాఖాన ఆధ్వర్యంలో వైద్య శిబిరం



గ్రామస్తులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 21: జగ్గసాగర్ గ్రామంలో కరీంనగర్‌లోని ప్రతిమ ఫౌండేషన్, ప్రతిమ దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 463 మందికి వివిధ పరీక్షలు చేసి, మందులు అందజేశారు. 65 మందిని మెరుగైన వైద్యం కోసం ప్రతిమ దవాఖానకు తరలించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ప్రోగ్రామ్ మేనేజర్ గీతారెడ్డి, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, గంగారెడ్డి, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక లోపంతో రుణమాఫీ కాలేదు

జగిత్యాల, ఆగస్టు 21: తెలంగాణలో 90 శాతం రైతులకు పంట రుణమాఫీ అయిందని, సాంకేతిక లోపంతో కొంతమందికి కాలేదని ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 69,673 మంది రైతులకు రూ.532 కోట్లు రుణ మాఫీ చేసినట్లు తెలిపారు. ఇంకా 3,500 మంది రైతులకు చేయాల్సి ఉందన్నారు. రుణమాఫీ కాని రైతులు గ్రీవెన్స్ సెల్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



మల్యాల: మల్లమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత

సారంగాపూర్, ఆగస్టు 21: పెంబట్లకు చెందిన పొంపర్తి గంగన్న ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత–సురేశ్ పరామర్శించారు. గ్రామస్తులు జ్వరాలతో బాధపడుతున్నారని పలువురు చెప్పగా, జిల్లా వైద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు రాజు, వెంకటేశ్, రవి, తదితరులున్నారు.

మల్యాల, ఆగస్టు 21: మండల కేంద్రానికి చెందిన మంద మల్లమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ రాంమోహన్‌రావు ఉన్నారు.

## బస్టాండ్‌లో తనిఖీలు

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 21: జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో బుధవారం సాయంత్రం డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి

కోరుట్ల, ఆగస్టు 21: కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్‌లో పంట రుణాలు తీసుకున్న రైతులకు సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని, మాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు బుధవారం కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు జువ్వాడి కృష్ణారావు, అల్లూరి మహేందర్‌రెడ్డి, జెట్టి లింగం, దిలీప్ గౌడ్, అల్లూరి సుకుమార్ రెడ్డి, జీవన్‌రెడ్డి, నేరెళ్ల శ్రీధర్, రమేశ్ తదితరులున్నారు.

## సీనియర్ సిటీజన్ల సమస్యలు పరిష్కరించాలి

కోరుట్ల, ఆగస్టు 21: సీనియర్ సిటీజన్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో బుధవారం జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వృద్ధులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతరెడ్డి, నాయకులు పబ్బా శివానందం, గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, సైఫొద్దీన్ పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ చేయాలి

జగిత్యాల, ఆగస్టు 21: రైతులందరికీ పంట రుణ మాఫీ చేయాలని జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి, రాజేందర్, భూమారెడ్డి, రాంరెడ్డి, రవి, గంగారెడ్డి, గంగరాజం, రాజన్న, రాజేందర్, మురళీధర్ రెడ్డి, నరేశ్, భూషణ్ రావు, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.




కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు

## ఎమ్మెల్యేకు వినతి

మల్యాల, ఆగస్టు 21: ముత్యంపేట గ్రామ శివారులోని వరదకాలువ 79వ కిలో మీటర్ మైలురాయి వద్ద చదును చేసిన స్థలాన్ని కొనుగోలు కేంద్రాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ముత్యంపేట, గుడిపేట గ్రామాల రైతులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఇక్కడ రైతు నాయకులు బద్దం రామచంద్రారెడ్డి, సంత ప్రకాశ్‌రెడ్డి, బద్ధం తిరుపతిరెడ్డి, సంత మోహన్‌రెడ్డి, సింగిరెడ్డి లచ్చిరెడ్డి, సంత ప్రతాప్‌రెడ్డి, కొమ్ముల మల్లారెడ్డి, బెదుడ మల్లయ్య, మర్రి అంజయ్య, బద్ధం రవీందర్‌రెడ్డి, కొమ్ముల మహేశ్, దువ్వాక అంజయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

సారంగాపూర్, ఆగస్టు 21: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన హన్మంతరావు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దవాఖానకు వెళ్లి హన్మంతరావును పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు, తదితరులున్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం

సారంగాపూర్, ఆగస్టు 21: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో బుధవారం బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. జనవరి 1, 2025 వరకు 18 సంవత్సరాలు నిండే వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్లు రమేశ్, శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల బీఎల్‌వోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న డెంగ్యూ

సారంగాపూర్, ఆగస్టు 21: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో డెంగ్యూ విజృంభిస్తున్నది. ఇప్పటి వరకు రెండు మండలాల్లో ఏడు డెంగ్యూ కేసులు నమోదైనట్లు వైద్యాధికారి శివకుమారి పేర్కొన్నారు. పెంబట్ల గ్రామంలోని గొల్లవాడలో ఒకరికి డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. పెంబట్ల గ్రామంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు ఇంటింటా జ్వర సర్వే, రక్త పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పెంబట్ల, కోనాపూర్, రేచపల్లి, సారంగాపూర్, నర్సింహులపల్లిలో గ్రామాల్లో ఏడు డెంగ్యూ కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు.

## మీ సేవ కేంద్రాల తనిఖీ



కోరుట్ల: పట్టణంలోని మీసేవ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా మేనేజర్ మమత

కోరుట్ల/రాయికల్, ఆగస్టు 21: కోరుట్ల, రాయికల్ పట్టణాల్లోని మీసేవ కేంద్రాలను బుధవారం జిల్లా మేనేజర్ మమత తనిఖీ చేశారు. మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. దరఖాస్తుదారుల నుంచి అధిక రుసుం తీసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట టీజీటీఎస్ మీసేవ జిల్లా మేనేజర్ చేతన్ ఉన్నారు.

## కందకం ఏర్పాటు

జగిత్యాల రూరల్, ఆగస్టు 21: పట్టణంలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించి సర్వే నంబర్ 171లో భూమి ఉండగా, ఎగ్జిబిషన్‌కు అద్దెకు ఇచ్చారు. కాగా, సదరు స్థలంలో పట్టణానికి చెందిన పలువురు వాహనాలు తీసుకొచ్చి ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడంతో ఎగ్జిబిషన్ నిర్వహణకు ఇబ్బందిగా మారింది. ఆలయ అధికారులు బుధవారం ఆలయ భూమిలో వాహనాలు పార్కింగ్ చేయకుండా జేసీబీతో కందకం తీయించారు. చిన్నచిన్న టేలాలు ఉండగా తొలగించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ నయన సుప్రియ, డివిజన్ పరిశీలకుడు రాజమౌళి, ఈవోలు వామన్, కాంతారెడ్డి, సిబ్బంది తేజ, రవీందర్, భార్గవ్, రజినీకాంత్, లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21: వర్షకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాలపై సీఐ నిరంజన్‌రెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు పొనకంటి వెంకట్, నాయకులు దోమకొండ చిన్నరాజన్న, తుక్కారాం, గుజ్జేరి ప్రకాశ్, లక్ష్మణ్, ఎస్‌ఐ అనిల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మల్యాల, ఆగస్టు 21: మండల కేంద్రంలోని అంగడిబజార్ చౌరస్తాలో ఎస్‌ఐ నరేశ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి

కథలాపూర్, ఆగస్టు 21: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన మండలాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖలవారీగా అధికారులను అభివృద్ధి పనుల్లో పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి మదన్‌మోహన్, తహసీల్దార్ ముంతాజిబొద్దీన్, ఎంపీడీవో శంకర్, వైద్యాధికారి సింధూజ, పశువైద్యాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ఆగస్టు 21: భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన తోట అనిల్, కుంట సత్తవ్వ, కొండ మల్లేశంకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, బుధవారం లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోకల నర్సయ్య, నాయకులు నల్లపు శేఖర్, కొండ రాజమౌళి, కుంట వెంకటేశ్, లింగాల తిరుపతి, రాచమల్ల నరేశ్, తోకల చందు, తోట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

కథలాపూర్, ఆగస్టు 21: వాగుల్లోంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్డీవో ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో బుధవారం ఆయన రికార్డులను పరిశీలించారు. అంతకుముందు ఊట్‌పల్లి గ్రామంలో నాలా దరఖాస్తు విషయమై క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ముంతాజిబొద్దీన్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ రాహుల్ ఉన్నారు.

***రాయికల్ తహసీల్ కార్యాలయంలో..***

రాయికల్, ఆగస్టు 21: ఇసుక రీచ్‌ల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎండీ ఖయ్యూం హెచ్చరించారు. స్థానిక తహసీల్ కార్యాలయంలో బుధవారం మండలంలోని ఇసుక ట్రాక్టర్లు, జేసీబీల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇసుక అక్రమంగా తరలిస్తూ మొదటిసారి పట్టుబడితే ట్రాక్టర్‌కు రూ. 25 వేలు, టిప్పర్‌కు రూ. లక్ష జరిమానా విధిస్తామన్నారు. జేసీబీకి రూ. 2 లక్షలు జరిమానా విధిస్తామన్నారు. తదుపరి వాహనం దొరికితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## పంచాయతీరాజ్ ఏఈగా జగదీశ్వర్

కథలాపూర్, ఆగస్టు 21: కథలాపూర్ మండల పంచాయతీరాజ్ ఏఈగా జగదీశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి అధికారులను పరిచయం చేసుకున్నారు.

## పరిశుభ్రత పాటించకుంటే చర్యలు

మారుతీనగర్, ఆగస్టు 21: పరిశుభ్రత పాటించకుంటే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు సూచించారు. పట్టణంలోని పానీపూరి సెంటర్లను మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బంది పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండి, ప్లాస్టిక్ కవర్లను వాడుతున్న వారికి రూ.5వేల చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. ఇక్కడ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఏఈ విష్ణు, జవాన్ ముజీబ్, నిజాం, నాయక్, అశోక్ తదితరులున్నారు.

## పాఠశాలల్లో వసతులు కల్పించాలి

జగిత్యాల, ఆగస్టు 21: రెసిడెన్షియల్ పాఠశాలల్లో వసతులు కల్పించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల అధికారులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో సదుపాయాలు కల్పించడానికి సంబంధిత ఇంజినీర్లు ఎస్టిమేషన్స్ వేయాలన్నారు. అలాగే, జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ బీ సత్యప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంట రుణ మాఫీపై నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో రైతుల సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.